### యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

### తూర్పు-మధ్య ఆఫ్రికా డివిజన్



### రెండవ త్రై మాసం

### ఏప్రిల్, మే, జూన్ - 2026

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**

# విషయసూచిక


**కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్**

1వ నివేదిక - **విశ్వవిద్యాలయం హృదయాలను మార్చును .........................5**

ఏప్రిల్ 4

2వ నివేదిక - **రెండుసార్లు కొనబడిన చేసిన భూమి ... ...............................8**

ఏప్రిల్ 11

3వ నివేదిక - **స్వచ్ఛమైన సత్యాన్ని వెదకుట................ ....................................10**

ఏప్రిల్ 18

4వ నివేదిక - **భయము కలిగించు జంతువులు ....................................... 13**

ఏప్రిల్ 25

5వ నివేదిక - **ఇంటర్న్‌షిప్, జీవితమును మార్చివేయుట .............................. 15**

మే 2

**కెన్యా**

6వ నివేదిక - **వినికిడి లోపంవలన దీవెన ...................................................18**

మే 9

7వ నివేదిక - **దేవుని కోసం జీవించడం ....................................................21**

మే 16

8వ నివేదిక - **ఆశీర్వాదాల మందిరం .........................................................24**

మే 23

**బురుండి**

9వ నివేదిక - **దేవుని యొద్ద నుండి బహుమతి................................................27**

మే 30

**టాంజానియా**

10వ నివేదిక -**అద్భుతమైన క్లినిక్ ........................................................... 30**

జూన్ 6

11వ నివేదిక - **గోధుమ రంగు తలుపు ..................................................33**

జూన్ 13

12వ నివేదిక -**సబ్బాతునకు ప్రభువు ........................................................ 36**

జూన్ 20

13వ నివేదిక - **13వ సబ్బాతు - "డాక్టర్" ఇబ్రహీం ..................................... 38**

జూన్ 27

## సంపాదక కార్యనిర్వహణ వర్గము

| | | |
|---|---|---|
| **ఆండ్రూ మెక్‌ఛెసని** | : | సంపాదకుడు |
| **వెండీ ట్రిమ్** | : | సహాయ సంపాదకులు |
| **ఎమిలి హార్డింగ్** | : | కూర్పు డిజైనింగు |

## ఎడ్వెంటిస్టు సేవ శాఖ కార్యాలయం

| | | |
|---|---|---|
| **గేరీ క్రూస్** | : | డైరెక్టరు |
| **రిక్ కాజియుర** | : | సమాచార డైరెక్టరు |
| **హోమర్ ట్రెయారిటిన్** | : | అధ్యయన కేంద్రము డైరెక్టరు |

## సమాచార శాఖ కార్యవర్గం

| | | |
|---|---|---|
| **ఆండ్రూ మెక్ షెన్ని** | : | సంపాదకులు, మిషను పొలపు |
| **లారీ ఫావ్వో** | : | ప్రాజెక్టు మేనేజరు |
| **కైలా ఇవర్టు** | : | ప్రాజెక్టు మేనేజరు |
| **రికి ఆలివర్సు** | : | వీడియో ప్రొడ్యూసరు |
| **డొన్నా రోడిల్** | : | సహాయ సంపాదకురాలు |

**వెబ్‌సైట్ : www.adventist.mission.org.**

# ప్రియమైన సబ్బాతు బడి నాయకులకు

ఈ త్రిమాసంలో మిషను పొలపు వార్తలు తూర్పు-మధ్య ఆఫ్రికా డివిజన్ నుండి వచ్చుచున్నవి. ఈ డివిజన్ నందు 12 దేశాలు ఉన్నాయి: బురుండి, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, జిబౌటి, ఎరిట్రియా, ఇథియోపియా, కెన్యా, రువాండా, సోమాలియా, దక్షిణ సూడాన్, సూడాన్, టాంజానియా మరియు ఉగాండా. 524 మిలియన్ల జనాభా ఉన్న ఈ ప్రాంతంలో, సెవెంత్-డే అడ్వెంటిస్ట్ చర్చిలో 5.5 మిలియన్ల ( 55 లక్షల )మంది సభ్యులు ఉన్నారు, లేదా ప్రతి 95 మందికి ఒక ఎడ్వెంటిస్ట్ ఉన్నారు.

ఈ త్రిమాసంలో పదమూడవ సబ్బాతు కానుకలు , క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు, ఈ ఆఫరింగ్ నాలుగు దేశాలలో ఐదు ప్రాజెక్టులకు సహాయం చేస్తుంది. ఈ మిషన్ త్రిమాసానికి సంబంధించిన కథనాలను సేకరించడానికి, నేను రాబోయే నాలుగు ప్రాజెక్టులను మరియు గతంలో సమర్పణలు అందుకున్న రెండు ప్రాజెక్టుల సైట్లను సందర్శించాను.

డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో రాజధాని కిన్షాసాలో, నిర్మాణ కార్మికులు హోప్ ఛానల్ సౌకర్యాలు, ఎడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో కోసం ఒక స్టూడియో, సోషల్

మీడియా సువార్త కేంద్రం మరియు ప్రపంచవ్యాప్తంగా ఫ్రెంచ్ భాష మాట్లాడేవారి కోసం కాల్ సెంటర్ను కలిగి ఉన్న మీడియా సెంటర్కు పునాది వేయడం నేను చూశాను. పరిశుద్ధాత్మ దేవుని సహాయంతో మరియు ఈ త్రిమాసంలో అందిస్తున్న మద్దతుతో ఆఫ్రికా మరియు అంతకు మించి ఫ్రెంచ్ మాట్లాడే పిల్లలు మరియు పెద్దలను చేరుకోవడానికి మీడియా సెంటర్ సామర్థ్యం గురించి స్థానిక మీడియా సిబ్బంది ఉత్సాహంగా ఉన్నారని నాకు చెప్పారు.

అదే నగరంలో, నేను కిన్షాసాలోని ఎడ్వెంటిస్ట్ క్లినిక్ను పర్యటించాను, ఇది 2019లో దాని పరికరాలను అప్గ్రేడ్ చేయడానికి మరియు కొత్త విభాగంతో విస్తరించడానికి ఇచ్చిన సబ్బాతు కానుకలలో కొంత భాగాన్ని పొందింది. కొత్త విభాగంలో పని దాదాపు పూర్తయింది మరియు ఆరు సంవత్సరాల క్రితం సందర్శించిన తర్వాత, అనేక మెరుగుదలలు నన్ను ఆకట్టుకున్నాయి. వరుసలలో ఉన్న రోగులపట్ల వైద్యులు మరియు నర్సులు శ్రద్ధ వహిస్తున్నట్లు కూడా నేను చూశాను.

ఈ త్రిమాసంలో అందిస్తున్న సహాయములో కొంత భాగాన్ని పొందే మరో రెండు క్లినిక్లలో దేవుడు అద్భుతమైన పని చేస్తున్నాడు. బురుండిలోని బుగాండా డిస్పెన్సరీ మరియు టాంజానియాలోని జాంజిబార్ సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ డిస్పెన్సరీ. ఈ సహాయము క్లినిక్ అప్గ్రేడ్ను కవర్ చేయడానికి సహాయపడుతుంది.

కెన్యాలో, నేను రాజధాని నైరోబి సమీపంలోని మెరిషో ఎడ్వెంట్ కమ్యూనిటీ నర్సరీ స్కూల్ను సందర్శించాను మరియు 2023 సబ్బాతు కానుకల ఫలితాలను చూశాను. కిసిలోని మ్యాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఫర్ డెఫ్ చిల్డ్రన్ నందు ఒక బహుళార్థసాధక భవనము యొక్క హాల్.

మిషన్-మైండెడ్గా ఉండటానికి ఇతరులను ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు!

ఈ త్రిమాసము యొక్క 13 వ సబ్బాతు కానుకలను, క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు, ఈ కానుకలు తూర్పు-మధ్య ఆఫ్రికా విభాగంలోని ఐదు ప్రాజెక్టుల కొరకు సహాయము అందిస్తున్నది.

ఈ త్రిమాసము యొక్క 5 ప్రాజెక్టులు:

1. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో నందలి కిన్షాసా యందు హోప్ ఛానల్తో మెగా మీడియా సెంటర్, ఎడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో, సోషల్ మీడియా సువార్తిక కేంద్రం.
2. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో నందలి లుబెరో ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ ఆఫ్ లుకాంగా నందు నర్సింగ్ స్కూల్.
3. బురుండి నందలి బుగాండా లో డిస్పెన్సరీ.
4. కెన్యా లోని ఒంగాటా రోంగై, నందు మెరిషో ఎడ్వెంట్ కమ్యూనిటీ నర్సరీ స్కూల్.
5. టాంజానియాలోని జాంజిబార్ నందు సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ డిస్పెన్సరీ.

**క్రీస్తునందు మీ సేవకులు**

**ఆండ్రూ మెక్‌ఛెస్నీ**

**సంపాదకులు, మిషను పొలపు వార్తలు**





# విశ్వవిద్యాలయం హృదయాలను మార్చును

మాలెంబి తటాసి ఫిల్స్ – కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్

ఈ త్రిమాసం యొక్క ప్రత్యేకమైన మిషన్ ప్రాజెక్టులలో, ఒకటి డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని లుబెరోలో ఉన్న అడ్వెంటిస్ట్ యూనివర్సిటీ ఆఫ్ లుకాంగాలోని నర్సింగ్ స్కూల్. ఇక్కడ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు డాక్టర్ మాలెంబి తటాసి ఫిల్స్, విశ్వవిద్యాలయం ద్వారా తమ జీవితాలను మార్చుకున్న ముగ్గురు వ్యక్తుల కథలను మనతో పంచుకుంటున్నారు.

**తీవ్రమైన ఘర్షణ/ అభిప్రాయబేధము**

ఒక ప్రధాన క్రైస్తవేతర ప్రపంచ మతం నుండి వచ్చిన ఒక యువతి, తన తండ్రి సిఫార్సు మేరకు లుకాంగాలోని అడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో చేరింది.

అనేక క్రైస్తవ సంస్థల విశ్వవిద్యాలయాలను పరిశీలించి, ఎడ్వెంటిస్టులు తమ విశ్వాసప్రకారం జీవించడంలోఅత్యంత నిజాయితీపరులని తాను భావించానని, అందుచే ఆమె కొరకు తాను ఎడ్వెంటిస్టు విశ్వవిద్యాలయాన్ని ఎంచుకున్నానని ఆమె తండ్రి ఆ యువతికి చెప్పాడు. అయితే ఆయన ఆమెను ఇలా హెచ్చరించాడు. “నువ్వు సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ విశ్వవిద్యాలయమునకు వెళుతున్నప్పటికీ, నేను నిన్ను ఎడ్వెంటిస్‌గా మారడానికి అక్కడికి పంపడం లేదు.”

సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చి బోధనల గురించి తెలుసుకొనవలెనను ఆసక్తితో, ఆమె విశ్వవిద్యాలయానికి వచ్చింది. విశ్వవిద్యాలయంలో ఒక వారం రోజుల పాటు జరిగిన ఆధ్యాత్మిక ప్రార్థనా వారములో చేసిన ప్రసంగాలు ఆమె హృదయమును స్పందింపచేసాయి. మరియు ఆమె ఎడ్వెంటిస్ట్ చర్చిలో చేరాలని నిర్ణయించుకుంది. ఆమె తన తండ్రికి తెలియకుండానే 2024లో బాప్తిస్మం తీసుకుంది.

“ఆమె బాప్తిసం తీసుకున్నట్లు తన కుటుంబానికి ఆమె ఇంకా చెప్పలేదు” అని డాక్టర్ మాలెంబి అన్నారు. “ఆమెకు, తన తండ్రితో తీవ్రమైన ఘర్షణ కలుగుతుందేమోనని ఆందోళన చెందుచు, తన కొరకు ప్రార్థించమని ఆమె మనలను కోరుచున్నది.”

**ఒక గర్భిణీ స్త్రీ**

యూనివర్సిటీకి అనుసంధానించబడిన 52 పడకల క్లినిక్కి చెకప్‌ల కోసం ఒక గర్భిణీ స్త్రీ వచ్చింది. అల్ట్రాసౌండ్ పరీక్ష ద్వారా ఆమెకు కవలలు పుడతారని క్లినిక్‌లోనే తెలిసింది. ఆమె చాలా ఆశ్చర్యపోయింది. ఆమె భర్త ఆమెను విడిచిపెట్టాడు, మరియు

ఆమె ఒక బిడ్డను కాదు, ఇద్దరు పిల్లలను ఒంటరిగా పెంచాలి.

క్లినిక్ లోని రోగులు, సిబ్బంది సభ్యులు మరియు సమాజంలోని ఇతర సభ్యుల కొరకు ఉదయకాల ఆరాధనలను నిర్వహించేవారు. ప్రతి ఉదయం ఒక విశ్వవిద్యాలయ విద్యార్థి ఉదయకాల ఆరాధనలకు నాయకత్వం వహించాడు మరియు ఆ తరువాత అందరికి తాజా రొట్టెలను ఆ క్లినిక్ లో పంచిపెట్టేవారు. చెక్-అప్‌ల కోసం వచ్చిన ఆ గర్భిణీ స్త్రీని ఉదయకాల ఆరాధనలు ఆకట్టుకొనెను. విశ్వవిద్యాలయ విద్యార్థులు రెండు వారాల ప్రత్యేక సువార్త సభల సిరీస్‌ను క్లినిక్ నందు యేర్పాటు చేసినప్పుడు, ఆమె ప్రతి మీటింగుకు హాజరయ్యింది. దేవుని వాక్యం ఆమె హృదయాన్ని కదిలించింది మరియు ఆమె బాప్తిస్మం తీసుకుంది.

తర్వాత ఆమె కవలలకు జన్మనిచ్చింది. ఈ వార్త ఆమె భర్తకు చేరినప్పుడు,

అతను తన భార్యను వెతుక్కుంటూ వచ్చాడు. ఆమె తాను వదిలి వెళ్ళినప్పటి స్త్రీ లా లేదని అతను ఆశ్చర్యపోయాడు. మద్యపానవ్యసనము మరియు అవిశ్వాసురాలయిన ఆమెలో, దేవునిని హృదయపూర్వకంగా ప్రేమించే ఒక నిగ్రహశక్తిగల తల్లిని అతను చూచాడు. అతను డాక్టర్ మాలెంబి తో "నా భార్యలో ఇంత పెద్ద మార్పు చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. నేను కూడా మీ బోధనలను అనుసరించాలనుకుంటున్నాను." అని అన్నాడు, ఇప్పుడు అతను తన భార్య మరియు ఏడు నెలల వయస్సు గల కవలలతో అడ్వెంటిస్ట్ చర్చిలో ఆరాధనకు హాజరవుతున్నారు. అతడు కూడా తన భార్య వలె, తన హృదయాన్నియేసుకు సమర్పించుకోవాలని డాక్టర్ మాలెంబి మరియు ఇతరులు ప్రార్థిస్తున్నారు.

**దురాత్మ ఆవహించిన విద్యార్థి**

ఒక యువకుడు థియాలజీ చదివి పాస్టర్ కావాలనే బలమైన కోరికతో విశ్వవిద్యాలయానికి వచ్చాడు. అతను ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు ఎడ్వెంటిస్ట్ చర్చిలో చేరాడు, కానీ పాస్టర్ కావాలనే అతని కోరికను అతని కుటుంబం తీవ్రంగా వ్యతిరేకించింది. అతను వైద్యుడిగా మారాలని వారు కోరుకున్నారు. అందుకు ఆ యువకుడు అంగీకరించనందున అతని ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఎవరూ సహాయం చేయలేదు. అతను ఒంటరిగా ఉండేవాడు. ఆ యువకుడు విశ్వవిద్యాలయంలో వాచ్‌మెన్‌గా ఉద్యోగం పొందాడు మరియు తన చదువు ప్రారంభించడానికి తగినంత డబ్బు సంపాదించడానికి రెండు సంవత్సరాలు పనిచేశాడు. కానీ అతను విశ్వవిద్యాలయంలో చేరిన విద్యార్థిగా చేరిన కొద్దికాలానికే అనారోగ్యానికి గురయ్యాడు. అతనికి ఏమీ గుర్తు ఉండేదికాదు. మరియు అతను ఎక్కడికి వెళ్తున్నాడో తెలియక తరచుగా క్యాంపస్‌లో తిరుగుతూ ఉండేవాడు. నిరాశకు గురైన అతను తన చదువును మానేయాలని

అనుకున్నాడు.అతని కుటుంబం అతనికి దయ్యం పట్టిందని ప్రకటించింది. "ఎందుకంటే అతను పాస్టర్ కాదు, కానీ వైద్యుడు అవుతాడు" అని వారు చెప్పారు.

విశ్వవిద్యాలయ క్లినిక్‌లోని వైద్యులు అతన్ని పరీక్షించి, వైద్యంతో చికిత్స చేయగల ఏ లోపాన్ని అతనిలో కనుగొనలేమని చెప్పారు."ఇది ఒక ఆధ్యాత్మిక విషయం," అని వారు చెప్పారు. "థియాలజి విభాగంలోని మీరందరూ అతని కోసం ప్రార్థించాలి."

కాబట్టి, థియాలజి విభాగానికి చెందిన 27 మంది ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రతి గురువారం సమావేశమై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కొంత కాలానికి , ఆ విద్యార్థి కోలుకుని తిరిగి సరైన మనస్సు ను పొందాడు. ఈరోజు, అతను విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు మరియు చర్చి పాస్టర్‌గా సేవ చేయడానికి పిలుపు కోసం ఎదురు చూస్తున్నాడు."అతను చాలా వాగ్ధాటిగల వక్త, మరియు అతను చర్చి కోసం గొప్ప పని చేస్తాడని మేము ఆశిస్తున్నాము మరియు నమ్ముతున్నాము" అని డాక్టర్ మాలెంబి అన్నారు.

ఈ త్రిమాసంలో "ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ ఆఫ్ లుకాంగా" యేసు కొరకు మరిన్ని హృదయాలను చేరుకొనుటకు మీరు సహాయం చేయవచ్చు. ప్రస్తుతం, నర్సింగ్ స్కూల్ విద్యార్థులు తమ పరిశోధన కోసం యూనివర్సిటీ క్లినిక్ యొక్క ఇరుకైన ప్రయోగశాలను ఉపయోగిస్తున్నారు. క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలువబడే 13వ సబ్బాతు కానుకలు, నర్సింగ్ స్కూల్ యొక్క ఐదు అధ్యయన రంగాలకు పెద్ద ప్రయోగశాలలను కలిగి ఉన్న భవనాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది: జనరల్ నర్సింగ్, మిడ్వైఫరీ, ఇమేజింగ్, లాబొరేటరీ టెక్నిక్స్ మరియు పీడియాట్రిక్స్. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా కానుకలు సమర్పించినందులకు కృతజ్ఞతలు.

2012లో ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ ఆఫ్ లుకాంగాలో నర్సింగ్ స్కూల్ ప్రారంభించబడినది మరియు దేశంలోనే ఇదే మొదటిది. ఇప్పుడు ఇది సంవత్సరానికి 200 మంది నర్సులను గ్రాడ్యుయేట్ చేస్తుంది.

డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో పాస్టర్లలో 70 శాతం మంది ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ ఆఫ్ లుకాంగా నుండి పట్టభద్రులయ్యారని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.